శుక్రవారం 21 జూన్ 2024

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 69 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

ప్రధాని మోదీని కలుస్తాం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- సింగరేణి తెలంగాణకు తలమానికం
- రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తాం
- తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తాం

ఖమ్మం

తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి..ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు. తెలంగాణ ఆస్తులను కాపాడాలని - మిగతా3లో

రుణమాఫీపై తర్జనభర్జన

- ఆగస్టు 15వ తేదీలోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని సీఎం ఇటీవల వ్యాఖ్యలు
- ఇచ్చిన హామీ మేరకు టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కార్యచరణ వేగవంతం
- ఓవైపు నిధుల సమీకరణ చేస్తూనే... మరోవైపు అర్హులను తేల్చే పనిలో పడిన ప్రభుత్వం
- ఇప్పటికే దీనిపై అధికారులు ఓ కార్యచరణ సిద్ధం చేశారని సమాచారం
- వీటిపై నిర్ణయం తీసుకునేందుకు 21న సమావేశం కానున్న రాష్ట్ర మంత్రి మండలి
- ప్రస్తుతం ఇదే అంశంపై రేవంత్ సర్కార్ ప్రధానంగా ఫోకస్ పెట్టింది
- ఏకకాలంలో రైతుల రుణమాఫీ ఎలా చేయాలనే దానిపై అనేక మార్గాలను అన్వేషిస్తోంది.

హైదరాబాద్

రుణమాఫీ పథకం అమలు పై తెలంగాణ సర్కార్ కసరత్తు షురూ చేసింది. ఆగస్టు 15వ తేదీలోపు రూ. 2 లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో రుణమాఫీ చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కార్యచరణ వేగవంతం చేసింది. ఓవైపు నిధుల సమీకరణ చేస్తూనే... మరోవైపు అర్హులను తేల్చే పనిలో పడింది. ఇప్పటికే దీనిపై అధికారులు ఓ కార్యచరణ సిద్ధం చేశారని తెలుస్తోంది. వీటిపై నిర్ణయం తీసుకునేందుకు 21 రాష్ట్ర మంత్రి మండలి సమావేశం కానుంది. 21న జరిగే తెలంగాణ మంత్రిమండలి భేటీలో ముఖ్య అంశంగా రుణమాఫీ ఉంటుందని అంటున్నారు. ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించి కీలకమైన నిర్ణయం తీసుకోనున్నారు. ఎవరెవరికి రుణమాఫీ చేయాలి, నిధుల సమీకరణకు ఏం చేయాలనే విషయంపై కూలంకుశంగా చర్చించనున్నారు. ప్రస్తుతం ఇదే అంశంపై రేవంత్ సర్కార్ ప్రధానంగా ఫోకస్ పెట్టింది.ఏకకాలంలో రైతుల రుణమాఫీ ఎలా చేయాలనే దానిపై అనేక మార్గాలను అన్వేషిస్తోంది. అధికారుల నుంచి పలు ప్రతిపాదనలను కూడా స్వీకరిస్తూ? మల్లగుల్లాలు పడుతోంది. ఇచ్చిన హామీ ప్రకారం?. రుణమాఫీ ప్రక్రియను షురూ చేయాలనే పట్టుదలతో ప్రభుత్వం ఉందిఇటీవలే రైతుల రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. - మిగతా3లో

మోదీ మానసికంగా కృంగిపోయాడు

- ప్రధాని మోదీకి ఎవరూ భయపడడం లేదు
- గతంలో ఆయన ఛాతి 56 ఇంచులు ఉండేది
- ప్రభుత్వాన్ని నడిపించేందుకు ఆయన తెగ ఇబ్బందిపడుతారు
- మోదీ ఛాతి 32 ఇంచులకు చేరుకున్నదని, భయపెట్టి, బెదిరించి పనిచేయించుకోవడం ఆయనకు అలవాటు

మౌనం... ఇంకెంత కాలం

- పదేళ్లు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎన్నికల్లో పరాభవం తర్వాత సైలెంట్
- అధికారంలో ఉండి అహంకార ప్రదర్శించిన గులాబీ పార్టీని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బండకేసి బాదారు.
- మూడు నెలలుగా జైల్లో ఉన్న కవితను కూడా పరామర్శించేందుకు వెళ్లడం లేదు
- బీఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తోన్న బీజేపీ
- దీంతో గులాబీ పార్టీలో ఉన్నవారు వీడుతున్న నాయకులు
- మౌనం వీడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైతే పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన చెందుతోన్న క్యాడర్

హైదరాబాద్

ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో.. నెల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పరాభవం తర్వాత పదేళ్లు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సైలెంట్ అయ్యారు. అధికారం లో ఉండి అహంకార ప్రదర్శించిన గులాబీ పార్టీని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బండకేసి బాదారు. లోక్‌సభ ఎన్నికల్లో సున్నా చుట్టేశారు. ఇక లోక్‌సభ ఎన్నికలకు ముందు కేసీఆర్ కూతురు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేసిన కేసీఆర్.. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత మాత్రం పూర్తిగా సైలెంట్ అయ్యారు. మూడు నెలలుగా జైల్లో ఉన్న కవితను కూడా పరామర్శించేందుకు వెళ్లడం - మిగతా3లో

కేసీఆర్ సింగరేణిని కాపాడితే..

రేవంతేమో బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నడు

- తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ ఒక రక్షణ కవచం
- శ్రీరామరక్ష అని కేసీఆర్ ఈ 25 ఏండ్లలో ఒక్కసారి కాదు వేల సార్లు చెప్పారు.
- 16 ఎంపీలతో ఏం చేస్తారని సీఎం రేవంత్ రెడ్డితో సహా చాలా మంది చాలా మాట్లాడారు.
- కేంద్రం మా మెడ మీద కత్తి పెట్టినా బొగ్గు గనులను వేలం వేయకుండా చూశాం
- తొమ్మిదిన్నరేండ్లు సింగరేణిని కాపాడుకున్నాం
- సింగరేణి లాభపడితే మన రాష్ట్రానికి లాభం జరుగుతుంది
- సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ ఊదితే దక్షిణ భారతదేశం అంధకారంలోకి వెళ్లిన పరిస్థితి.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిని తొమ్మిదిన్నరేండ్లు కాపాడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి బీజేపీతో కలిసి బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. వేలం పాటను - మిగతా3లో

రోజుకు 191 కోట్లు!

- గతంలో, ఇప్పుడు ఇబ్బడిముబ్బడిగా తెస్తున్న అప్పులతో రేవంత్ సర్కార్‌కు ఉక్కిరిబిక్కిరి
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నిధులు సమీకరించుకుంటూనే పాత అప్పులకు వడ్డీలు కట్టడం తెలంగాణ ప్రభుత్వానికి సవాల్‌గా
- పాత అప్పులకు ప్రతిరోజూ దాదాపు 191 కోట్ల వరకు అసలు, వడ్డీ చెల్లిస్తుందట రేవంత్ సర్కార్

హైదరాబాద్

పాత ప్రభుత్వం చేసిన అప్పులు ఓవైపు.. తాజాగా చేస్తున్న అప్పులు మరోవైపు.. ఇక అప్పులకు కడుతున్న వడ్డీలు ఇంకోవైపు. గతంలో, ఇప్పుడు ఇబ్బడిముబ్బడిగా తెస్తున్న అప్పులు రేవంత్ సర్కార్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నిధులు సమీకరించుకుంటూనే పాత అప్పులకు వడ్డీలు కట్టడం తెలంగాణ ప్రభుత్వానికి సవాల్ గా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గత ప్రభుత్వం చేసిన అప్పులు భారంగా మారాయి. సీఎంగా రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం అప్పులు దాదాపు 7లక్షల కోట్ల రూపాయలు ఉండగా.. వాటికి వడ్డీలు కట్టడం తలకు మించిన భారం అవుతోంది. పాత అప్పులకు ప్రతిరోజూ దాదాపు 191 కోట్ల వరకు అసలు, వడ్డీ చెల్లిస్తుందట రేవంత్ సర్కార్. డిసెంబర్ 7న - మిగతా3లో

యూజీసీ నెట్ పరీక్షకు త్వరలో కొత్త తేదీలు

- జీసీ-నెట్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్-జాతీయ అర్హత పరీక్షలో అక్రమాలు జరిగినట్లు నివేదికలు
- ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధవారం రద్దు చేసిన విషయం తెలిసిందే.
- విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సుమోటోగా చర్యలు చేపట్టినట్లు వెల్లడి
- ప్రస్తుతం ఈ అంశంపై సీబీఐ దర్యాప్తు చేపడుతోంది
- బాధ్యులు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుంటాం

అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్

- మంత్రి శ్రీధర్ బాబు
- త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ
- ఉద్యోగాల ఖాళీలను గుర్తించి అతి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తాం

హైదరాబాద్

అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ధర్నా చౌక్‌లో విద్యార్థుల ధర్నాపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల ఖాళీలను గుర్తించి - మిగతా3లో

తెలంగాణ గీతం

శుక్రవారం 21
జూన్ 2024

మోదీ మానసికంగా కృంగిపోయాడు

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ మానసికంగా బలహీనమైనట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. మోదీ మానసికంగా కుప్పకూలిపోయారన్నారు. ప్రభుత్వాన్ని నడిపించేందుకు ఆయన తెగ ఇబ్బందిపడుతారని రాహుల్ పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ కుంటివాడయ్యారని, విద్యార్థుల గురించి ఆయన ఆందోళన చెందడం లేదని, మానసికంగా కూలిపోయారని, ఎన్నికల్లో మోదీ అనే కాన్సెప్ట్ నాశనమైనట్లు రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీకి ఎవరూ భయపడడం లేదని, గతంలో ఆయన ఛాతి 56 ఇంచులు ఉండేదని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య చెప్పలేనని, మోదీ ఛాతి 32 ఇంచులకు చేరుకున్నదని, భయపెట్టి, బెదిరించి పనిచేయించుకోవడం ఆయనకు అలవాటు అని, ఇప్పుడు ఆ భయం పోయిందని, వారణాసిలో ఒకరు ఆయనపై చెప్పులు విసిరేశారని, ఎన్నికలకు ముందు మాత్రం ఆయన్నుతాకేందుకు జనం వణికేవారన్నారు. నరేంద్ర మోదీ అన్న కాన్సెప్ట్‌ను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, ఆయన పని అయిపోయిందరన్నారు. చాలా బలమైన ప్రతిపక్షం ఉందని, ఇది చాలా ఆసక్తికరమైన సమయమన్నారు. నోట్ల రద్దుతో ఎలా ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారో, ఇప్పుడు విద్యా వ్యవస్థకు అదే జరుగుతోందన్నారు. తప్పు చేసిన వారిని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగిన మోదీ పేపర్ లీకేజీని ఆపలేకపోయారన్న రాహుల్

నీట్ పరీక్షల్లో అవకతవకలపై దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఆందోన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నీట్ పేపర్ వివాదంపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ టార్గెట్ చేసింది. కేంద్రప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేపర్ లీకేజీలను ఆపడం ప్రధాని మోదీకి ఇష్టం లేనట్లు కనిపిస్తోందన్నారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని మోదీ ఆపారని చెప్పుకుంటారని.. దేశంలో పేపర్ లీకేజీలను మాత్రం ఆయన ఆపలేకపోతున్నారని రాహుల్ విమర్శించారు. విద్యావ్యవస్థలో బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చొరబడిన కారణంగానే పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యావ్యవస్థపై ఆర్ఎస్ఎస్ పెత్తనం పోయినప్పుడే పేపర్ లీకేజీలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ప్రధాని మోదీ.. పేపర్ లీకేజీలతో విద్యా వ్యవస్థను నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయాల్లో అర్హత లేని వీసీలను బీజేపీ మాతృసంస్థ సిఫార్సులతో నియమించిన కారణంగానే పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ విమర్శించారు.

రేపు దేశవ్యాప్తంగా నిరసనలు..

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై శుక్రవారం దేశ వ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. విద్యార్థులకు న్యాయం చేయాలంటూ నిరసనలు నిర్వహించాలని వివిధ రాష్ట్రాల్లోని పార్టీ శాఖలను ఆదేశించింది. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు.

అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

బెయిల్ పిటిషన్‌పై ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం

వాదనలు వినిపించిన ఈడీ, సీఎం తరఫు న్యాయవాదులు

నిన్ననే కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించిన న్యాయస్థానం

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు గురువారం నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈడీతో పాటు.. సీఎం తరఫున వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి నియాబిందు తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని బుధవారం కోర్టు జూలై 3 వరకు పొడిగించిన విషయం తెలిసిందే. అంతకుముందు జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా న్యాయమూర్తి కస్టడీని పొడిగించారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ మార్చి 21న అరెస్టు చేసింది. ఆ తర్వాత ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉంటున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యం లో ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూ రు చేసింది. ఆ తర్వాత మరికొద్ది రోజులు మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరగా.. సుప్రీంకోర్టు నిరాకరించింది. దాంతో ఆయన మళ్లీ జూన్ 2న జైలులో లొంగిపోయిన విషయం తెలిసిందే.

లోక్ సభలో ప్రతిపక్ష నేత ఎవరనేది కాంగ్రెస్ నిర్ణయిస్తుంది

లోక్ సభలో ప్రతిపక్ష నేత ఎవరనేది కాంగ్రెస్ పార్టీ నిర్ణయిస్తుందని ఎన్సీపీ (శరద్ పవార్) అధినేత శరద్ పవార్ అన్నారు. ఇండియా కూటమిలో కాంగ్రెస్‌కే అత్యధిక సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కూటమిలో అత్యధిక సీట్లు గెలుచుకున్న పార్టీకి చెందిన నేతకు లోక్ సభలో ప్రతిపక్ష నేత హోదాను ఇవ్వాలని గతంలో తమ మధ్య ఒప్పందం కుదిరిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి 99 సీట్లు వచ్చాయని... ఈ నేపథ్యంలో ఎవరు ఆ హోదాలో ఉంటారనేది ఆ పార్టీనే నిర్ణయిస్తుందన్నారు. ఆ తర్వాత కూటమి సభ్యుల ఆమోదం కూడా అవసరమే అన్నారు. లోక్ సభ డిప్యూటీ స్పీకర్‌గా ఎవరైనా ప్రతిపక్ష నేత ఉండేలా ప్రయత్నాలు చేస్తారా? అని ప్రశ్నించగా, శరద్ పవార్ స్పందిస్తూ... గతంలో రెండు పర్యాయాలు ప్రధాని మోదీ ఈ నియమాన్ని పాటించలేదన్నారు. ఈ అంశంపై చర్చ జరిగినా సానుకూల ఫలితం వస్తుందని అయితే తాము భావించడం లేదన్నారు.

ప్రతిపక్షనేత సంచలన కామెంట్స్..

రెండో వికెట్ సిద్ధరామయ్యే..

బెంగళూరు: రాష్ట్రంలో ఏడాది పాలన ముగియగానే తొలి వికెట్‌గా వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌లో రూ.187కోట్ల అవినీతిలో మంత్రి నాగేంద్ర రాజీనామా చేశారని, ఇక రెండో వికెట్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యే అని ప్రతిపక్షనేత అశోక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్యారెంటీలు అమలు చేయడంతో ఖజానా ఖాళీ అయ్యిందన్నారు. నగరంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్ కాంగ్రెస్ నుంచి నిధులు ఇవ్వడం లేదన్నారు. ప్రజల నుంచి భారీగా పిండుకునేందుకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ద్విచక్రవాహనాన్ని శవం తరహాలో మోసుకెళ్లిన సిద్ధరామయ్య ప్రస్తుతం ఎలా ధరలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 20 సీట్లు గెలుస్తామని ధీమాలో ఉండేవారని, ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని విమర్శించారు. ఏడాది పాలనలో అభివృద్ధికి ఒకరూపాయి కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. ముద్దెబిహాళ్ ఎమ్మెల్యే నాడగౌడ అభివృద్ధి పనులు కుంటుపడిన విషయాన్ని బహిరంగంగా చెప్పారన్నారు. నియోజకవర్గంలో తిరిగే పరిస్థితి లేకుండా

పోతోందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వాపోతున్నారని అన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులలోనూ అభివృద్ధి లేకుండా పోయిందని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో బొమ్మై ముఖ్యమంత్రిగా పదవిని కోల్పోయినప్పుడు రెవెన్యూలోటు లేదని, అప్పులు లేవన్నారు. సిద్ధరామయ్య ఏడాదిపాలనలో అప్పులు పెరిగాయని ఆర్థిక పరిస్థితి అధ్వానం చేశారని అన్నారు. ఎందుకోసం పాలన సాగిస్తున్నారో అంటూ ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ పెంపుతో సామాన్యులపై భారం మోపారని మండిపడ్డారు.

తేజస్వి అనుచరుడికి నీట్ పేపర్ లీక్‌తో సంబంధం.. బీహార్ డిప్యూటీ సీఎం ఆరోపణ

పాట్నా: బీహార్ మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అనుచరుడికి నీట్ పేపర్ లీక్‌తో సంబంధం ఉందని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. ఈ విషయంపై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిపినట్లు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన తేజస్వి యాదవ్ వ్యక్తిగత కార్యదర్శి ప్రీతం కుమార్ బీహార్ రోడ్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ (ఆర్‌సీడీ) ఉద్యోగి ప్రదీప్‌తో మాట్లాడినట్లు తెలిపారు. సికందర్ ప్రసాద్ యాదవెందు అనే ఇంజినీర్ కోసం ఎన్‌హెచ్ఏఐ గెస్ట్ హౌస్‌లో రూమ్ బుక్ చేయమని అతడు చెప్పాడని అన్నారు. కాగా, ఈ విషయంపై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిపినట్లు విజయ్ కుమార్ సిన్హా తెలిపారు. ప్రదీప్‌కు ఫోన్ చేసిన ప్రీతం కుమార్ కాల్ వివరాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని తాను డిమాండ్ చేస్తున్నానని అన్నారు. 'వారు అధికారంలో లేరు. అయితే లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తున్నారు' అని సిన్హా విమర్శించారు. రూమ్ బుకింగ్‌కు సంబంధించి ప్రదీప్‌తో సహా రోడ్డు నిర్మాణ విభాగానికి

చెందిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు నీట్ నిందితులు తమ గెస్ట్ హౌస్‌లో బస చేసినట్లుగా వచ్చిన ఆరోపణలను ఎన్‌హెచ్ఏఐ ఖండించింది. పాట్నాలో తమకు గెస్ట్ హౌస్ సౌకర్యం లేదని ప్రకటించింది. 'నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించిన నిందితులు పాట్నాలోని ఎన్‌హెచ్ఏఐ గెస్ట్ హౌస్‌లో బస చేసినట్లు కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఎన్‌హెచ్ఏఐకి పాట్నాలో గెస్ట్ హౌస్ సౌకర్యం లేదని స్పష్టం చేస్తున్నాం' అని పేర్కొంది.

హజ్ యాత్రలో తీరని విషాదం.. వడదెబ్బతో 90 మంది భారతీయులు మృతి

ఇంటర్నెట్ డెస్క్: హజ్ తీర్థ యాత్ర కోసం ఈ ఏడాది వెళ్లిన వారిలో ఇప్పటివరకు 90 మంది భారతీయులు మరణించారని అధికారులు తెలిపారు. వివిధ దేశాల నుంచి వచ్చిన వారిలో ఇప్పటివరకు 645 మంది మృతి చెందారు. వీటిలో అత్యధిక మరణాలు వడదెబ్బ కారణంగానే జరిగినట్లు వెల్లడించారు. పలువురు భారతీయులు అదృశ్యమైనట్లు గుర్తించారు. వారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 18.3 లక్షల మంది హజ్ యాత్రకు హాజరయ్యారు. హజ్ యాత్రలో మృతి చెందిన వారిలో 300 మంది ఈజిప్టు వాసులు ఉన్నారు. మక్కాలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో వృద్ధులు వేడికి తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరై చనిపోతున్నారు. ఈ యాత్రకు హాజరైన వారిలో 22 దేశాలకు చెందిన 16 లక్షల మంది ఉన్నారని హజ్ నిర్వాహకులు వెల్లడించారు. వివిధ కారణాలతో చనిపోయిన యాత్రికులు మృతదేహాలను మక్కాలోని అల్-ముయిసెమ్ ఆసుపత్రిలో భద్రపరిచామని, కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు

వెల్లడించారు. మరోవైపు అదృశ్యమైన వారిని గుర్తించేందుకు చర్యలు చేపట్టామని ఈజిప్టు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. ఇండోనేషియా, ఇరాన్, సెనెగల్, ట్యూనీషియా, ఇరాక్, కుర్దిష్ ప్రాంతానికి చెందిన వాళ్లు కూడా మృతుల్లో ఉన్నారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది మూడు రెట్లు అధికంగా ప్రాణాలు కోల్పోయారు. గతేడాది 240 మరణాలు నమోదుకాగా.. వీరిలో ఇండోనేషియాకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. అసలే ఎడారి ప్రాంతం కావడంతో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉంటాయని యాత్రికులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హజ్‌కి వచ్చే యాత్రికులకు సూచిస్తున్నారు. ముస్లింలు హజ్ యాత్రను ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీవిత కాలంలో ఒకసారైనా ఈ యాత్రకు వెళ్లాలని అనుకుంటారు.

కల్తీ మద్యం మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి : శశికళ

తమిళనాడులోని కళ్లకురిచిలో నాటు సారా తాగిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అస్వస్థతకు గురైన మరో 60 మందికిపైగా కళ్లకురిచి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మెరుగైన చికిత్స కోసం వారిని పుదుచ్చేరిలోని జిప్మర్ దవాఖానకు తరలించారు. ఈ మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తమిళనాడు మాజీ సీఎంకు అత్యంత సన్నిహితురాలు వీకే శశికళ ఆరోపించారు. కళ్లకురిచి ప్రభుత్వ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె పరామర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వారం రోజుల్లోగా అరెస్ట్ చేయాలని సంబంధిత అధికారులను బదిలీలతో సరిపెట్టకుండా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలను చేపట్టకుంటే ప్రజలే నిర్ణయం తీసుకుంటారని శశికళ అన్నారు. ప్రభుత్వానికి తెలియకుండా ఈ ఘటన జరిగే అవకాశం ఉందని తాను అనుకోవడం లేదని ఆమె పేర్కొన్నారు.

రాజ్‌భవన్‌లో నాకు భద్రత లేదు..



కోల్‌కతా: రాజ్‌భవన్‌లో తనకు భద్రత లేదని పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కార్యాలయంలో పూర్తిగా బెంగాల్ పోలీసులే మోహరించి ఉన్నారని పేర్కొన్నారు. రాజ్ భవన్ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించిన కొద్ది రోజుల తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే పోలీసు సిబ్బందిని ఆదేశించినా వారు ఇప్పటికీ రాజ్ భవన్‌లోనే విధులు నిర్వహిస్తున్నారు. "ప్రస్తుత ఇన్‌ఛార్జ్ అధికారి, ఆయన బృందం ఉండటంతో నా వ్యక్తిగత భద్రతకు ముప్పు పొంచి ఉంది. ఈ విషయాన్ని సీఎం మమతా బెనర్జీకి చెప్పాను. అయినా ఆమె నుంచి ఎలాంటి స్పందనా రాలేదు" అని బోస్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్‌భవన్‌లో ఉన్న పోలీసు సిబ్బంది నిరంతరం తనను స్నూపింగ్ చేస్తున్నారని బోస్.. రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. కొందరి ప్రభావంతో పోలీసు సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. వారిని తొలగించి కొత్త వారిని నియమించాలని కోరారు.

యూజీసీ నెట్ పరీక్షకు త్వరలో కొత్త తేదీలు



దేశవ్యాప్తంగా నిర్వహించిన జీసీ-నెట్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్-జాతీయ అర్హత పరీక్షలో అక్రమాలు జరిగినట్లు నివేదికలు రావడంతో ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధవారం రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త తేదీలను ప్రకటించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ అధికారులు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ పరీక్షపై తమకు ఎలాంటి ఫిర్యాదులూ అందలేదన్నారు. అయితే, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సుమోటోగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ అంశంపై సీబీఐ దర్యాప్తు చేపడుతోందని.. బాధ్యులు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్ తెలిపారు.

ఓవైపు నీట్ యూజీ-2024 పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయిందని, పలు అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ మరో సంచలన పరిణామం చోటుచేసుకొన్నది. యూజీసీ-నెట్ పరీక్షను జూన్ 18 మంగళవారం దేశవ్యాప్తంగా 317 నగరాల్లోని 1205 సెంటర్లలో నిర్వహించారు. ఓఎంఆర్(పెన్, పేపర్) విధానంలో నిర్వహించిన ఈ పరీక్షకు 9 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అయితే, పరీక్ష సమగ్రత దెబ్బతిన్నట్టు కేంద్ర హోంశాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌కి(ఐ4సీ) చెందిన నేషనల్ సైబర్ క్రైమ్ థ్రెట్ అనలటిక్స్ యూనిట్ నుంచి యూజీసీకి సమాచారం వచ్చింది. దీంతో ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టీఏ బుధవారం వెల్లడించింది. పరీక్ష ప్రక్రియ ఉన్నత స్థాయి పారదర్శకత, పవిత్రతను కాపాడేందుకు యూజీసీ నెట్ పరీక్షను రద్దు చేసేందుకు కేంద్ర విద్యా శాఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

అవకతవకలపై విచారణ

న్యూఢిల్లీ: నీట్-యూజీ 2024 పరీక్షలను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఆ కేసులో ఇవాళ కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీతో పాటు ఇతరులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నీట్ రద్దు చేయాలా అన్న అంశంపై వివరణ ఇవ్వాలని కోర్టు కోరింది. మెడికల్ ఎంట్రెన్స్

ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలపై కోర్టు ఆధ్వర్యంలో విచారణ జరగాలని సుప్రీం తెలిపింది. జస్టిస్ విక్రమ్ నాథ్, ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. నీట్ రద్దుపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సుప్రీంకు మార్చాలని ఎన్టీఏ పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై వివిధ పార్టీల నుంచి ధర్మాసనం వివరణ కోరింది. జూలై 8వ తేదీన మళ్లీ ఈ కేసులో విచారణ చేపట్టనున్నట్లు కోర్టు చెప్పింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని కొందరు విద్యార్థులు పెట్టుకున్న పిటీషన్‌పై కూడా కోర్టు విచారణ చేపట్టనున్నది. నీట్ నిర్వహణలో 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సరైన రీతిలో పరిష్కరించాలని సుప్రీం పేర్కొన్న విషయం తెలిసిందే. మే 5వ తేదీన జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ పరీక్షలను 24 లక్షల మంది రాశారు.

రుణమాఫీపై తర్జనభర్జన

-మొదటిపేజీ తరువాయి

ఈ ప్రక్రియ అమలు కోసం అవసరమైతే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులు ఇచ్చేందుకు ముందుకొచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలని కూడా చెప్పారు. ఇదిలా ఉంటే? రైతుల రుణమాఫీ విషయంలో కీలక ప్రతిపాదనలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా అర్హులు ఎవరు అనే దానిపై సర్కార్ దృష్టిపెట్టింది. ఈ విషయంలో లోతుగా కసరత్తు చేసి? అర్హత ఉన్నవారికి మాత్రమే స్కీమ్ ను వర్తింపచేయాలని భావిస్తోంది. పంట రుణాల మాఫీ అమలుకు విధివిధానాలపై తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. అధికారుల నుంచి వచ్చిన పలు ప్రతిపాదనల్లో కొన్నింటిని పరిగణనలోకి తీసుకునే విషయంపై సర్కార్ ఆలోచించింది. రుణమాఫీ స్కీమ్ కు అర్హత పొందే లబ్ధిదారుడికి తప్పనిసరిగా పాస్ బుక్ ఉండటంతో పాటు రేషన్ కార్డును కూడా ప్రామాణికంగా తీసుకోవాలని ఆలోచిస్తుందంట..! దాదాపు రాష్ట్రంలో రుణమాఫీ స్కీమ్ కోసం 60 లక్షల మందికిపైగా రైతులు ఎదురుచూస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే వీరిలో చాలా మందికి పాస్ బుక్ లు లేవు. వీరికి వర్తింపజేయాలా లేదా అనేది కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. జులై17 రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. జులై నుంచే వ్యవసాయ పనులు ఊపందుకోనున్నాయని అప్పటి నుంచి రుణాలు మాఫీ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారట. జులై మధ్యలో రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి.. ఆగస్టు 15 కల్లా పూర్తి చేయనున్నారు. పీఎం కిసాన్ పథకంలో ఉన్న రూల్స్ ప్రకారమే మొత్తం మూడు విడతల్లో అప్పులు తీర్చేయనున్నారని టాక్. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ప్రజాప్రతినిధులు, ఐటీ కడుతున్న వాళ్లకు, ప్రభుత్వ

ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇప్పుడు రుణమాఫీ కూడా వారి వచ్చే ఛాన్స్ లేదంటున్నారు. ఇదే కాకుండా? రేషన్ కార్డును కూడా ప్రమాణికంగా తీసుకోవాలనే అంశం కూడా తెరపైకి వచ్చింది. ఒకే కుటుంబానికి చెందిన పలువురికి రైతుబంధు వస్తుండగా? వారందరికీ ప్రత్యేకంగా రేషన్ కార్డులు లేవు. కేవలం వారి కుటుంబ పెద్ద పేరు మీదనే కార్డు ఉంటోంది. ఫలితంగా ఈ నిబంధను వర్తింపజేస్తే?. కుటుంబ పెద్ద మాత్రమే ఈ స్కీమ్ వర్తింపజేసే అవకాశం ఉంది. అధికారుల నుంచి ఈ ప్రతిపాదన రాగా.. సర్కార్ నిర్ణయం ఎలా ఉండబోతుందనేది చూడాలి..ఇక ఆదాయపు పన్ను చెల్లించే వారిని పూర్తిగా పక్కనపెట్టే అవకాశం ఉంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ మార్గదర్శకాలను ప్రభుత్వం ప్రధానంగా పరిశీలిస్తోంది. ఈ స్కీమ్ లో కింద అర్హులైన రైతులందరికీ ప్రతి ఏడాది రూ.6 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తోంది. అయితే ఈ స్కీమ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పన్నులు చెల్లించే వారికి వర్తించదు. కేవలం రైతులకు మాత్రం వర్తిస్తుంది. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో పలు పదవుల్లో ఉండే వారిని కూడా ఈ స్కీమ్ ను మినహాయించారు. వీటితో పాటు మరికొన్ని మార్గదర్శకాలు కూడా ఈ స్కీమ్ కు సంబంధించి ఉన్నాయి.

కేసీఆర్ సింగరేణిని కాపాడితే..
రేవంతేమో బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నడు

-మొదటిపేజీ తరువాయి

ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ ఒక రక్షణ కవచం, శ్రీరామరక్ష అని కేసీఆర్ ఈ 25 ఏండ్లలో ఒక్కసారి కాదు వేల సార్లు చెప్పారు. కానీ ఇవాళ ఏం జరిగింది. కేసీఆర్ 16 పార్లమెంట్ సీట్లు ఇవ్వండి అని మొత్తుకున్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక పాత్రలో ఉంటామని చెప్పారు. 16 ఎంపీలతో ఏం చేస్తారని సీఎం రేవంత్ రెడ్డితో సహా చాలా మంది చాలా మాట్లాడారు. కానీ ఇవాళ ఏపీలో 16 ఎంపీ సీట్లు గెలిచిన తెలుగు దేశం పార్టీ నిర్ణయాత్మక పాత్రలో ఉంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆగిపోయింది. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో 8 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఈ 16 మంది ఎంపీలను గెలిపిస్తే ఇవాళ హైదరాబాద్‌లో బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని కేటీఆర్ తెలిపారు.

2021, డిసెంబర్ 8న కేంద్రానికి నాటి సీఎం కేసీఆర్ లేఖ..

బొగ్గు గనులను వేలం వేయొద్దని 2021, డిసెంబర్ 8న కేంద్రానికి నాటి సీఎం కేసీఆర్ లేఖ రాశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి బొగ్గు గనులను అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. బీహార్‌లోని చెస్నా అనే ప్రాంతంలో ఆనాడు బొగ్గు బావిలో ప్రమాదం జరిగి వందల మంది కార్మికులు చనిపోయారు. నాటి కేంద్ర ప్రభుత్వం.. బొగ్గు గనులు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కిందనే ఉండాలని, ఉంటేనే రక్షణ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పి, 1975 %-% 76 లో నాటి కేంద్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దాన్ని ఉటంకిస్తూ కేసీఆర్ లేఖ రాశారు. ప్రస్తుతం సింగరేణిలో 51 శాత రాష్ట్రం వాటా, 49 శాతం కేంద్ర వాటా ఉంది. కాబట్టి సింగరేణికే

బొగ్గు గనులు కేటాయించాలని కేసీఆర్ అడిగారు. నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిసెంబర్ 11, 2021.. ప్రధానికి లేఖ రాశారు. నాలుగు బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలి. వేల మంది వర్కర్లు రోడ్డున పడుతారని చెప్పారు. కానీ ఇవాళ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేత చెప్పించారని కేటీఆర్ గుర్తు చేశారు.

ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర ఇది..

మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ఏ టెండర్, వేలం లేకుండా.. ఒడిశాలో రెండు గనులను నైవేల్లి లిగ్నైట్ లిమిటెడ్‌కు అప్పగించారు. గుజరాత్‌లో గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గుజరాత్ ఇండస్ట్రీ పవర్ లిమిటెడ్‌కు 2015లో నాలుగు బొగ్గు గనులు అప్పజెప్పారు. ఒక వైపు ఒడిశాలో రెండు, గుజరాత్‌లో రెండింటికి ఐదు బొగ్గు గనులు అప్పజెప్పారు. తమిళనాడులోనూ ప్రభుత్వ రంగ సంస్థకు బొగ్గు గనులు వేలం లేకుండా ఇచ్చారు. అదానీకి బైలదిల్లా గని కేటాయించడం వల్ల విశాఖ ఉక్కు నష్టాల్లోకి వెళ్లింది. కానీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో పోయింది ప్రయివేటీకరణకు అప్పగిస్తున్నామని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సింగరేణి విషయంలో కూడా ఇదే వైఖరి అవలంభిస్తారు. సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర ఇది. రేవంత్ రెడ్డి వ్యతిరేకత ఎందుకు మాయమైంది. ముఖ్యమంత్రిగా వేలం పాటలో పాల్గొంటామని చెబుతున్నారు. ఇది దారుణం అని కేటీఆర్ మండిపడ్డారు.

సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే

కేంద్రం మా మెడ మీద కత్తి పెట్టినా బొగ్గు గనులను వేలం వేయకుండా చూశాం. తొమ్మిదిన్నరేండ్లు సింగరేణిని కాపాడుకున్నాం. సింగరేణి లాభపడితే మన రాష్ట్రానికి లాభం జరుగుతుంది. కార్మికులు లాభపడుతారు. సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ ఊదితే దక్షిణ భారతదేశం అంధకారంలోకి వెళ్లిన పరిస్థితి. ఎప్పటికైనా సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన గనుల్లో మనం బొగ్గు తవ్వుకోకుండా అడ్డుకోవడం దుర్మార్గం. సింగరేణి కార్మికులు అన్నీ అర్థం చేసుకోవాలి. సింగరేణి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ గద్దలకు కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ఖతం చేసినట్టే సింగరేణిని ఖతం చేస్తారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 సీట్లు ఇచ్చినందుకు సింగరేణిని నాశనం చేస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వ చేతగానితనం వల్లే మనకు క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోపిడీకి తెర తీశాయి. కేసీఆర్ ఆనాడు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనలేదు. బీఆర్ఎస్ లోక్‌సభలో లేదు కాబట్టే.. ఇవాళ సింగరేణి గనులను వేలం వేస్తున్నారు. 2021లో కేంద్రానికి లేఖ రాసిన రేవంత్ ఇప్పుడెందుకు మారిపోయాడు. రేవంత్ రెడ్డికి కేసుల భయం పట్టుకుందా..? సింగరేణిని బొందపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ నిర్ణయానికి కాంగ్రెస్ ఎందుకు వంత పాడుతోంది. రేపు వేలం పాటలో డిప్యూటీ సీఎం ఎందుకు పాల్గొంటున్నారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఊసూరుమనిపిస్తున్న వానలు
ఉత్తరతెలంగాణలో దయనీయ స్థితి

వరంగల్ : వ్యవసాయ సీజన్ ఆరంభమైంది.. కానీ వర్షాలు మొఖం చాటేయడంతో కరువు మేఘాలు కలవరపెడుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అంతటా ఇదే పరిస్థితి.. కనీస వర్షపాతం లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తూ తీవ్ర నిరాశ చెందుతున్నారు.. మరోవైపు గ్రామాల్లో కప్పతల్లి ఆటలు, పొలిమేర దేవతలకు పూజలు చేస్తున్నారు..కరువు మేఘాలు కమ్మేయడంతో ఈసారి పంటలు అయోమయంలో చిక్కుకున్నాయని రైతుల ఆందోళన చెందుతున్నారు. సకాలంలో విత్తనాలు దొరికినా వాన దేవుడి కరుణ లేకపోవడంతో అన్నదాతల్లో నైరాస్యం కనిపిస్తోంది. విత్తిన పత్తి విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. ఆ విత్తనాలు ఉడిగిపోకుండా కాపాడుకునేందుకు మానవ ప్రయత్నాలు మొదలుపెట్టారు. వారిలోని ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని వెలికితీస్తూ పంటలు కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలో కమ్ముకొస్తున్న కరువు మేఘాలు.. పత్తి రైతుల కంటతడిపెట్టిస్తున్నాయి. ఆరంభ శూరత్వంలా మురిపించిన వర్షాలు అడ్రస్ లేకుండా పోయాయి.. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు రైతులను కలవరపెడుతున్నాయి. భిన్న వాతావరణంతో జూన్ నెలలో ఇప్పటివరకు కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. ఈ ఖరీఫ్ సీజన్లో ఆరంభంలోనే రైతులకు చేదు అనుభవం ఎదురవుతుండడంతో అయోమయం నెలకొంది..ఈ వ్యవసాయ సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 55 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుందని అంచనా.. జూన్ మొదటి వారంలోనే దాదాపుగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పత్తి విత్తనాలు విత్తారు. తొలకరి చినుకులను చూసి ఆనందంతో మురిసిపోయారు. కానీ గత 15 రోజుల నుండి చినుకు చుక్క జాడలేదు. అప్పుడప్పుడు ఉరుములు మెరుపులు మురిపిస్తున్నా వాన చుక్కజాడలేదు.. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోటీపడి మరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఇప్పుడు బిత్తరపోయి ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు..వరంగల్ ఉమ్మడి జిల్లాలో 16 లక్షల 82 వేల ఎకరాల సాధారణ సాగు విస్తీర్ణం ఉండగా.. అందులో దాదాపుగా ఆరున్నర లక్షల ఎకరాలకు పైగా పత్తి సాగు జరుగుతుందని అంచనా వేశారు.. ఇప్పటికే పత్తి విత్తనాలు 90% శాతం విత్తారు. కానీ వర్షాలు లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో ఆ విత్తనాలు మొలకెత్తడం లేదు. దీంతో రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారు.. కొన్ని ప్రాంతాల్లో బిందెలు, బకెట్ల ద్వారా నీళ్లు తీసుకువచ్చి ఆ విత్తనాలను తడుపుతున్నారు.. మరికొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు తీసుకువచ్చి డ్రిప్పింగ్ పద్ధతిలో విత్తనాలను తడిపి మొలకెట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు ఇప్పటికే విత్తిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో కొంతమంది రైతులు దిగులతో తలలు పట్టుకున్నారు.

మౌనం...ఇంకెంత కాలం

-మొదటిపేజీ తరువాయి

లేదు. అధికారంలో ఉన్నప్పుడు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పేస్తా, పొరుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలను మార్చేస్తా, తెలంగాణలో బీఆర్ఎస్ తప్ప మరే పార్టీనైనా తొక్కేస్తా అంటూ బీరాలు పలికిన కేసీఆర్.. అధికారం కోల్పోయాక తన కూతురు కవితను జైలు నుంచి విడిపించుకోలేకపోతున్నారు. గత ఎన్నికల సమయంలో తన గెలుపుతోపాటుగా ఏపీలో తన మిత్రుడు జగన్ గెలుపు కోసం కూడా సాయమందించిన కేసీఆర్ ఇప్పుడు సొంత పార్టీని కాపాడుకోవడానికి మరొకరిసాయం సాయం కోరాల్సిన పరిస్థితి నెలకొంది. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలని పార్టీ పేరు మార్చిన కేసీఆర్.. పార్టీ నేతల స్థానాలు మార్చి ఆయన స్నేహితుడు జగన్ అధికారం కోల్పోయారు. వారి గెలుపు కలలను ప్రజలు కల్లలు చేశారు. ఓటమి రుచి చూపించారు. మరోవైపు తెలంగాణలో బీఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. దీంతో గులాబీ పార్టీలో ఉన్నవారు ఆ పార్టీని వీడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు షెడ్డుకు పోయిందని, రెట్టింపు స్పీడ్‌తో మళ్లీ వస్తుందని చెప్పి పార్టీ క్యాడర్‌లో ధైర్యం నింపే పనిచేశారు. కానీ, రెంట్టింపు స్పీడ్ కాదు.. స్టార్టింగ్ ట్రబుల్‌లో చతికిల పడిందని గుర్తించిన క్యాడర్ ఇక ఆ పార్టీలో ఉన్నా లాభం లేదని భావిస్తున్నారు. దీంతో కేసీఆర్ ఇప్పుడు నోరు తెరవడానికి కూడా భయపడుతున్నారని తెలుస్తోంది. ఈ మౌనం ఎన్నాళ్లు అన్నది మాత్రం ఎవరికీ అంతుచిక్కడం లేదు. మౌనం వీడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైతే పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుందని క్యాడర్ ఆందోళన చెందుతోంది.

రోజుకు 191 కోట్లు!

-మొదటిపేజీ తరువాయి

కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆరు నెలల్లో పాత అప్పులకు సంబంధించిన దాదాపు 38వేల కోట్ల వరకు అసలు ప్లస్ వడ్డీ చెల్లించిందని అధికారులు చెబుతున్నారు. అసలే జీతాలు, సంక్షేమ పథకాల అమలు కోసం అవస్థలు పడుతోన్న రేవంత్ ప్రభుత్వానికి.. పాత అప్పులు తలకు మించిన భారంగా మారాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ఇబ్బందులు పడుతూనే కొత్త అప్పులు చేస్తోంది రేవంత్ సర్కార్. డిసెంబర్ నుంచి జూన్ 17వ తేదీ వరకు రేవంత్ ప్రభుత్వం 25వేల 118 కోట్ల రూపాయల అప్పు తీసుకుంది. అయినా ఖజానా ఎప్పుడూ ఖాళీగానే కనిపిస్తోందట. ఉద్యోగుల జీతాల నుంచి మొదలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తోడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు వేల కోట్ల రూపాయలు కావాలి. అందులో మరీ ముఖ్యంగా రైతు రుణమాఫీ, రైతు భరోసాకు దాదాపు 40వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా వేస్తున్నారు. ఈ రెండు పథకాల కోసం అప్పులు చేయడం తప్ప మరో గత్యంతరం లేదు. హైదరాబాద్‌లో విలువైన భూములను బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పు తీసుకునే ప్రయత్నం చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. ఇలా పాత అప్పులకు వడ్డీలు కడుతూ.. కొత్త అప్పులు చేస్తూ.. పాలనను నెట్టుకొస్తుంది రేవంత్ సర్కార్. మరి ఎంతకాలం ఇలా అప్పుల మీదే ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతారన్నది మాత్రం ఆసక్తికరంగా మారింది.

ప్రధాని మోదీని కలుస్తాం..

-మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు(గురువారం) మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ మొదలు పెడుతుందని చెప్పారు. రేపు హైదరాబాద్ నగరంలో ఆక్షన్ జరగబోతుందని తెలిపారు.

బొగ్గు ఉత్పత్తి పడిపోతుంది

'బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్ర లా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చింది. తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదు" అని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

ఆ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

"కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరఫున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం. రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలి" అని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్

-మొదటిపేజీ తరువాయి

అతి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చారు. కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ఈరోజు ధర్నా చేస్తున్నారన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

ఎన్ని మీడియాలు వచ్చినా పత్రికా సామ్రాజ్యానికి ఎదురు లేదు

మంచి సమాజాన్ని నిర్మించడానికి జర్నలిస్టులు పాటుపడాలి

జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికే నష్టం

టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం : సమాజంలో టీవీలు, సోషల్ మీడియా లాంటివి ఎన్ని వచ్చినా కూడా పత్రికా సామ్రాజ్యానికి ఎదురులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. సమాజంలో ఎన్ని ఆటుపోట్లు, నిర్బంధాలు ఎదురైనా ధైర్యం, నిబద్ధత, నిజాయితీతో పని చేస్తే తప్ప ఈ సమాజంలో మొనగాడ లేరని ఆయన అన్నారు. జర్నలిజం అనే వృత్తి కత్తి మీద సాము లాంటిదని అన్నారు. అన్నింటికీ ఎదుటి పనిచేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్వలాభం కోసం, స్వార్థం కోసం ఈ వృత్తినే దుర్వినియోగం చేయొద్దని సూచించారు. గౌరవం పెంచుకునేలా పనిచేయాల ని అన్నారు. బాగా ఎదిగిన వారిని చూసి కురుకులు పరుగులు తీస్తూ, కంగారుపడుతూ ఉండవద్దని, వారిపట్ల అసూయ పడవద్దని అన్నారు. జర్నలిస్టులో నిర్వహించే పాత్ర బృహత్తరమైనదని అన్నారు. ఒక డాక్టర్ తప్పు చేస్తే రోగి మరణిస్తారని, ఒక ఇంజనీర్ తప్పు చేస్తే ప్రాజెక్టు దెబ్బతింటుందని, జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికి నష్టం కలుగుతుందని అన్నారు. ప్రజలను చైతన్య పరిచే శక్తి జర్నలిస్టులకే ఉందని పేర్కొన్నారు. పత్రిక యాజమాన్యాలు, మీడియా యాజమాన్యాల నుంచి తమకు కొత్త ఇల్లు ఉన్నా కూడా సమాజ పితాని దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయలన్నారు. జర్నలిస్టులకు నైతికత, నిబద్ధత, స్వీయ నియంత్రణ కలిగి ఉండాలన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో పత్రికలదే కీలకపాత్ర అని, పత్రికల్లో వచ్చే వార్తలు కథనాలను చూసే ఉద్యమాలు నడిచాయని గుర్తు చేశారు. ఇప్పుడు పత్రిక, మీడియా రంగం సాంకేతికను అందిపుచ్చుకుందన్నారు. ఒకప్పుడు పత్రికలు, ఆ తరువాత టీవీలు, ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారము నమ్మదగినది కాదని, టీవీలు చూస్తున్నారని, ఆ సమాచారం నిజామా, కాదా అని పూర్తిగా నిర్ధారించుకునేందుకు తెల్లవారి పత్రికలను చదువుతున్నారని అన్నారు. పత్రిక సామ్రాజ్యానికి ఎదురులేదని అన్నారు. ఇక్కడ ఏ సంఘటన జరిగినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, కరోనా వచ్చినా ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తారని అన్నారు. ఆయా కార్యక్రమాలను మొట్టమొదటిసారిగా తామే కవర్ చేయాలనే తపనతో, పోలీసులు తమను నెట్టివేసినా చొచ్చుకుని వెళ్లి వార్తలను కవర్ చేస్తారని అన్నారు. మీ శ్రమ వృధాగా పోదని ఆయన అన్నారు. మీకున్న పాదన తను మర్చిపోకుండా ఒత్తిళ్ళకు గుడి కాకుండా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి చైర్మన్, ఐజేయు అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు సెక్రటరీ జనరల్, మాజీ సెక్రటరీ జనరల్ దేవులపల్లి అమర్, రాష్ట్ర శాఖ అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి, కె విరహత్ అలీ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జాతీయ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాటు చేయాలి

సిద్దిపేట : గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణ కు సంభందించి డిపార్ట్మెంట్ అధికారులు, ఫ్లైయుంట్ స్క్వార్డు, ఐడెంటిఫికేషన్ ఆపిసర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేడ్-2 పరీక్ష ఈనెల 24 నుండి 29వ తేది వరకు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్ష జూన్ 30వ తేదీ నుండి జూలై 4వ తేది వరకు పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ ఎక్సమ్ రోజు రెండు సెక్షన్లవారిగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మధ్యాహ్నం 2:30 నిమిషాల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహణ జరుగుతుంది. జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ 3296 మంది డివిజినల్ అకౌంట్ ఆపిసర్ 1250 మంది అభ్యర్థులు 2సెంటర్ లలో పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో హస్టల్ వెల్ఫేర్ ఆపిసర్ మరియు మరియు డివిజినల్ అకౌంట్ ఆపిసర్ పరీక్షలకు జిల్లాలొ గల 2 సెంటర్ లలో అన్ని ఏర్పాట్లు చెయ్యాలి. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావునా ప్రతి కంప్యూటర్ లో ఒక రోజు ముందు మాక్ టేస్ట్ నిర్వహించాలి. సెంటర్లలో సిసి కెమెరాల పిట్టింగ్, సరిపడా ఫర్నిచర్, టాయ్ లెట్, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ ఇలా ప్రతిది చెక్ చెయ్యాలి. పవర్ కట్ లేకుండా జూన్ 23 నుండి జూలై 4వరకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చెయ్యాలని విద్యుత్ శాఖ అదికారులకు తెలిపారు. కంప్యూటర్ లో పరీక్ష కావునా అనుకొని విపత్తులు ఎదురైన పవర్ కట్ కాకుండా జనరేటర్ల ఏర్పాటు తప్పనిసరి ఉండాలి. అభ్యర్థులు ఉదయం 8:30నుండి 9:30 మధ్యాహ్నం 1:00నుండి 2గంటల మధ్య పూర్తిగా చేక్ చేశాకే సెంటర్ లోపలకి అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ మొబైల్ ఫోన్స్, నార్మల్ గడియారాలు, బంగారు ఆభరణాలు మరి ఇతర ఎలాంటి వస్తువులు లోపలికి అనుమతించబడవు. అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుండి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని రిసెంట్ పాస్ - ఫోటో అతికించాలి. అభ్యర్థులకు సకాలంలో ఎగ్జామ్స్ సెంటర్ కు చేరే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు, సెంటర్లలో హెల్త్ డెస్క్ తో పాటు ఆశా ఎఎన్ఎం ను ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అధికారులకు తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్ల చుట్టూ 144 సెక్షన్ అమలు చేసి చుట్టూ జిరాక్స్ సెంటర్లు మూసివేసేల చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏఆర్ సుభాష్ చంద్రబోస్, ఆయా సెంటర్ కళాశాల ప్రిన్సిపల్లు విపి రాజు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మందులు వేయించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

పెద్దపల్లి : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మందులు వేయించి, వారికి నులిపురుగు ల నుండి రక్షణ పొందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రగతి నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డితో కలిసి పాల్గొని మందుల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాలలో చదివే విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగులు మన శరీరంలో ఉండటం వల్ల మనం తీసుకునే ఆహారంలో పోషకాలను గ్రహిస్తాయని, దీని వల్ల అనీమియా, రక్త స్రావం, ఎదుగుదల సరిగా లేకపోవడం జరుగుతాయని, వీటి నివారణ కు తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని, ఏజ్ గ్రూప్ వారిగా నిర్దేశిత మందుల డోస్ ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 2,27,251 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. నులి పురుగుల నివారణ కోసం జిల్లాలో బఫర్ స్టాక్ తో కలిపి మొత్తం 2,49,976 ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం చేశామని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరొగ్య కేంద్రాలు, అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు నులి పురుగుల నివారణ మాత్రలు తీసుకొని విద్యార్థులకు జూన్ 27న మరో మారు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పారిశుద్యం పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించాలని, ఆహారం తీసుకునే ముందు, టాయిలెట్ వినియోగించిన తరువాత తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది ఎనీమియా, తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరొగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులను తీసుకోవాలని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులందరికీ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోరారు. నులి పురుగుల నివారణ మందుల వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అన్నారు. పిల్లలు చిన్నప్పటి నుంచి పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ అలవాట్లు మానుకోవాలని అన్నారు. పాఠశాలలో అందించే రాగి జావ, మధ్యాహ్న భోజనంలో అందించే గుడ్లు మంచి పౌష్టికాహారమని , వీటిని విద్యార్థులు తప్పనిసరిగా రెగ్యులర్ గా తిన్నాలని అన్నారు. నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అందరు సద్వినియోగం చేసుకోవాలని, తప్పని సరిగా 19 సంవత్సారాలలోపు వయస్సు కల్గిన ప్రతి ఒక్కరు నివారణ మందులు వేసుకోవాలని, ఈ రోజు మిస్సైన వారి కోసం జూన్ 27న మరోమారు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నులిపురుగుల నివారణ మందులు తీసుకోవడంతో పాటు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మనం మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె విద్యార్థినులకు సూచించారు.

నులి పురుగుల నుండి ప్రతీ బిడ్డను కాపాడుకుందాం-సీడీపీఓ శాంతి

ఇబ్రహీంపట్నం20, తెలంగాణగీతం: దేశంలోని ప్రతి బిడ్డను పురుగుల రహితంగా మార్చడానికి భారత ప్రభుత్వం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ దినోత్సవం. గురువారం రోజున ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 2వ వార్డులో నిర్వహించిన నులిపురుగుల దినోత్సవంకు ఆమె హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా "వారి మొత్తం ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్య మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి" నులిపురుగుల నిర్మూలన జరుగుతుంది. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఆరోగ్యవంతమైన పిల్లలకోసం ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించలని పిల్లలకు నులిపురుగులు రాకుండా సులభంగా నివారించలన్నారు. 2-19 సం.ల వయస్సు ఉన్న పిల్లలందరికి అల్బెండజోల్ టాబ్లెట్ ను కళాశాలలు, పాఠశాలలు మరియు అంగన్ వాడి కేంద్రాల వద్ద ఉచితంగా ఇవ్వబడుతుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వాజర్ పిల్లవి హెల్త్ డిపోటిమెంట్ డా.సరిత మేరో సిస్టర్ -వాయల, బాలమణి మరియు మహిళలు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో పట్టపగలు నగలషాపులో చోరీకి యత్నం

మేడ్చల్20, తెలంగాణగీతం : మేడ్చల్ పోలిస్టేషన్ పరిధిలో ఓ బంగారు షాపులో యజమానిని కత్తులతో బెదిరించి దోచుకునే ప్రయత్నం చేసిన ఇద్దరు వ్యక్తులు బుర్కాలో వచ్చిన నిందితులు యజమానిని బెదిరించి కత్తితో పొడిచి గాయపరిచిన ఇద్దరు వ్యక్తులు షాపులోనుండి బయటకు వచ్చి అరవడంతో పరారైన ఇద్దరు వ్యక్తులు.. మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు ఆనుకొని ఉన్న నగల దుకాణంలోనే ఈ ఘటన. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గలిస్తున్న పోలీసులు

ఏన్‌బిఆర్ నగర్‌లో కరెంట్ పోతే బృందావన్‌లో బంద్!

ఇబ్రహీంపట్నం20,తెలంగాణగీతం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం 24గంటల విద్యుత్ ఇస్తుంటే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మాత్రం అధికారులు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు.చిన్నపాటి వర్షం వచ్చిన గాలి వచ్చి ఏన్.బిఆర్.నగర్ కరెంట్ పోతే బృందావన్ లో కరెంట్ పోయినట్లే మరీ..గంటలు గడిచిన రానీ కరెంట్ కోసం ఇబ్రహీంపట్నం విద్యుత్ కార్యాలయంలో 24గంటల పిర్యాదు ఫోన్ నంబర్ 9493193160కు చేయగా....చేయగా... చేయగా ఎన్.బిఆర్.నగర్ లో కరెంట్ ప్రాబ్లమ్ ఉంది కాబట్టి మీ కాలనికి కరెంట్ పోయింది. అనీ అధికారులు సమాధానం ఇస్తారని బృందావన్ కాలనీ ప్రజలు తెలిపారు.ఈ సమస్య గత రెండు సంవత్సరాలనుండి ఉందని ఇబ్రహీంపట్నం మొత్తం కరెంట్ ఉంటే మా బృందావన్ కాలనీకి రోజుకు 10సార్లు పోతుంది.పదే పదే ఎందుకు ఈ సమస్య వస్తుంది అనీ 9493193160 నంబర్ కు కాలనీ ప్రజలు ఫోన్ చేస్తే ఎత్తడం లేదు.మా బృందావన్ కాలనీ సమస్యను అధికారులు వెంటనే స్పందించి మా కాలనీకి 24గంటల కరెంట్ అందించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

పొలం విషయంలో దాయదుల ఘర్షణ

నారాయణపేట : నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం చిన్నపుర్ల గ్రామంలో మొన్న జరిగిన ఘర్షణ మరువకముందే జోగులాంబ గద్వాల జిల్లాలో భూత గదాలతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది.. ఒకరిపై ఒకరు కొట్టుకుంటున్న వీడియోలు వాట్సాప్ లో వైరల్ అయింది జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని ఎములోనిపల్లి గ్రామంలో దాయాదుల మధ్య ఘర్షణ గొడవలకు దారితీసింది. నాలుగు రోజుల కిందట జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం చిన్నపొర్లలో జరిగిన దాయాదుల ఘర్షణలో ఒకరు చనిపోయిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేగింది రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సీరియస్ గా తీసుకున్నాడు సంఘటన... అ సంఘటన మరువకముందే జోగులాంబ గద్వాల జిల్లాలో మరొకటి చోటుచేసుకుంది.గత 60 సంవత్సరాల నుండి సుమారు 16 ఎకరాల పొలం ఒక కుటుంబానికి చెందిన వారే చేస్తుండగా మీ పూర్వీకులు మాకు పొలం ఎప్పుడో అమ్మేశారంటూ దాయాదుల పోరు ఉండేదని,వర్షాలు పడటంతో మేము పొలం